# దేవుడున్నాడా? దేవుడున్నాడు అనుటకు రుజువులు - కార్యక్రమం 2

**అనౌన్సర్:** ఈరోజు జాన్ ఆంకర్ బర్గ్ షోలో "దేవుడున్నాడా?" ఐదుగురు అమెరికానుకలలో ఒకరు తాము నాస్తికులమని, సర్వ సందేహులమని, లేక దేనికి చెందని వారమని ఇప్పుడు చెప్పుకుంటున్నారు. దేవుడు ఉన్నాడనేందుకు ఐదు మంచి కారణాలను ప్రజలకు చెప్పమని నేను, డా. విలియం లైన్ క్రైగ్ ను అడుగుతున్నాను.

**అనౌన్సర్:** డా. విలియం లేన్ క్రైగ్, ఈ ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రముఖ యూనివర్సిటీలలో సుప్రసిద్ధులైన పలువురు నాస్తిక పండితులతో లోతుగా చర్చలు జరిపారు. డా. క్రైగ్ ఇంగ్లాండులోని బిర్మింఘాం విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రములో Ph.D పట్టాను, మునిచ్ విశ్వవిద్యాలయంలో వేదాంతవిద్యలో డాక్టరు పట్టాను పొందిన వ్యక్తి. జాన్ ఆంకర్ బర్గ్ షో లోని ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్ దీనిని చూస్తునందుకు వందనాలు. మీరిప్పుడు చూస్తున్న కార్యక్రమంలోని సమాచారం ఎంతో ముఖ్యమైనది. నేటి అతిథి డా. విలియం లేన్ క్రైగ్ లోకంలోని ప్రధాన వేదాంత పడితులలో ఒకరు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రత్యేక విశ్వవిద్యాలయాలలో పలుమార్లు ఈయన సుప్రసిద్ధమైన నాస్తికవాద పండితులతోను, వేదాంతులతోను చర్చలు జరిపి ప్రసంగిస్తూ ఉన్నారు. బిల్, మీరీ రోజు ఇక్కడికి వచ్చినందుకు సంతోషం. ప్రఖ్యాత నాస్తిక వాడ పండితులతో, దేవుడు ఉన్నాడా? నాస్తికత్వానికీ క్రైస్తవ విశ్వాసానికి మధ్య వేత్యాసం ఏమిటి?

దేవుడున్నాడనడానికి మంచి సాక్ష్యాదారాలున్నాయా? - ఇలాంటి అనేక అంశాలను చర్చించాము. దేవుడున్నాడనడానికి మీరు నమ్ముతున్న ఐదు కారణాలను మాతో పంచుకొమ్మని కోరుతున్నాము.

డా. విల్లియం లేన్ క్రైగ్: మంచిది, జాస్, దేవుడున్నాడని ఊహించి చెప్పడం మానవుల అనుభవాలపై ఆధారపడి ఉన్నాదని నేను నమ్ముతున్నాను. ఉదాహరణకు, ఈ జగదుత్పత్తికి దేవుడే ఉత్తమమైన వివరణ. రెండవదిగా, జ్ఞానయుక్తమైన జీవులు ఈ లోకంలో ఉండడానికి దేవుడే ఉత్తమ వివరణ. మూడవది, బాహ్యమైన నైతిక విలువలు, బాధ్యతలు ఈలోకంలో ఉన్నాయంటే దానికి కారణం దేవుడు ఉండటమే. నాలుగవదిగా యేసు క్రీస్తును గురించిన చారిత్రక అంశాలు దేవుడు ఉన్నాడని మనకు తెలుపుతున్నాయి. చివరిగా, ఐదవ అంశం, దేవుణ్ణి వ్యక్తిగతంగా తెలుసు కుని అనుభవించగల. ఈ అంశాలన్నిటినీ కలిపి చూస్తే దేవుడున్నాడని నమ్మడానికి బలమైన ఆధారాలు కనిపిస్తున్నాయి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది మొదటి అంశంతోటి ప్రారంభిద్దాం. మొదటిది - జగత్తు ప్రారంభం.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఆధునిక బోతిక శాత్రమును గురించిన అద్భుతమైన అంశమేమిటంటే, పురాతన శాస్త్రవేత్తలకు వ్యతిరేకంగా, ఈ జగత్తు గతంలో నిత్యమైనది కాదని, పరిమిత కాలానికి ముందు ఇది ప్రారంభమైనదని ఆధునిక సైన్సు చెబుతుంది. నక్షత్ర మండలాలను మొత్తంగా జగత్తును అధ్యయనం చేస్తున్న ఆధునిక సైన్సు ప్రయోగాలు, ఈ జగత్తు 14 బిలియనుల సంవత్సరాల క్రితం జరిగిన 'Big Bang' అనే సంఘటన తోటి మొదలయిందని చెబుతున్నాయి.

ఈ సిద్ధాంతం ప్రకారం మహా విస్ఫోటనం సంభవించి నప్పుడు పదార్థం, శక్తి, రోదసి, కాలం ఇవన్నీ ఒక్క క్షణంలో ఇక్కడ ఉనికిలోనికి వచ్చాయనే సంగతిని మామూలు మనుషుల్లో ఎక్కువ మంది అర్ధం చేసుకోలేక

పోతున్నారనుకుంటాను. కనుక శూన్యంలోంచి జగత్తు ఉత్పత్తి అయినట్లుగా మహా విస్ఫోటనం సూచిస్తున్నది. ఐతే దీన్లో సమస్య ఏమిటనగా, శూన్యంలోనుండి ఏదీ బైటకు రాదు. ఎలాంటి కారణం లేకుండా శూన్యంలోనుండి ఈ జగత్తు పుట్టిందని చెప్పడం, ఇక్కడ ఏదో గారడీ జెరిగిందని చెప్పడం వంటిదే. ఇంద్రజాలికుడు టోపీలోనుంచి కుందేలును లాగితే కనీసం అక్కడ ఇంద్రజాలికుడున్నాడు, టోపీకూడా ఉంది. ఐతే నాస్తికవాదం, ఈ జగత్తు ఎలాంటి కారణం లేకుండా శూన్యంలోనుంచి ఒక్క క్షణంలో బైటికి దూకిందని చెబుతున్నది. ఇది నిజంగా అసంభందం. కనుక మానవ జ్ఞానానికి మించిన కారణమేదో ఈ జగత్తును ఉనికి లోనికి తెచ్చిందని చెప్పడం హేతుబద్ధంగా ఉంటుందని నేను తలుస్తున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మీ అభిప్రాయానికి సంబంధించి, బుడగను ఉపయోగిస్తూ మరొక మంచి ఉదాహరణ నిచ్చారు.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** ఈ మహా విస్ఫోటన ఉదాహరణలో, ముందుకాలంనుండే ఉన్న శూన్య రోదసిలోకి జగత్తు విస్తారించడం లేదనే సంగతిని ఇక్కడ మనం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఈ నమూనాను చూపించినప్పుడు రోదసి, కాలాలు రెండూ మహా విస్ఫోటన సమయంలో కలిసి పోతుంటాయి. ఈ అంశాన్ని కనుల ముందు చూపించేందుకు బుడగ ఉపరితలంపైన బొత్తాలు అతికించబడి ఉన్న బుడగను మీరు ఊహించు కోవాలి. బొత్తాలు అతికించి ఉన్నందున, బొత్తాల యొక్క ఉపరితలానికి అనుగుణ్యంగా అవి మొదట్లో కదలవు. ఇతో దాన్లోకి గాలి నూదుతుండగా, పైన అతికించిన బొత్తాలు దూరంగా జరిగిపోతుంటాయి. ఎందుకంటే బుడగ ఉపరితలం విస్తరిస్తున్నది. బుడగ ఉపరితలం మన మూడు కొలత పరిణామాల రోదసిలా ఉంటుంది. రోదసి విస్తరిస్తుండగా నక్షత్ర మండలాలు ఒకదానికొకటి దూరంగా జరిగిపోతాయి. అనగా ఈ విస్తరణను మనం కాలంలో చాలా దూరం వెనకెళ్లి పరిశీలిస్తే, ఈ నక్షత్ర మండలాలు దగ్గరగా, మరింత దగ్గరగా జరుగుతూ,

అనంతమైన గతంలో ఎక్కడో ఒకచోట, ఈ మొత్తం జగత్తు ఒకేఒక చిన్న చుక్కలాగా కుదించుకునిపోయి, దాని ఉనికి లేకుండా పోయిందని మనం గుర్తించాలి. కనుక, ఈ జగత్తు 14 బిలియను సంవతసరాల క్రితం శూన్యంలోంచి ప్రారంభమయ్యిందని, జగత్తు ప్రారంభ దశను పరిశీలించే శాస్త్రజ్ఞులు వివరిస్తున్నారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను. మామూలు మనుషులు దీన్ని Web Site లలో చూస్తుంటారు. సైన్సు పత్రికలను, మామూలు పత్రికలను కూడా చదివి ఈ అంశాన్ని గురించిన వివరాలను తెలుసుకుంటారు. ఇక్కడ సైన్సు వేదాంతులు మనం చూస్తూనే ఉండాలని చెబుతున్నారు. ఎందుకంటే, ఇది నిజంగా శూన్యం కాదు గాని ఈ శూన్యంలో నిజంగానే ఏదో ఉన్నది. ఈ సిద్ధాంతం చెబుతున్న అంశం నిజంగా ఇది కాదు. వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: ప్రజాదరణ పొందిన పుస్తకాలలోను, Television కార్యక్రమాలలోను ఈ జగత్తు యొక్క ప్రారంభాన్ని గురించి క్వాంటం మెకానిక్స్ లో పలురకాల పొరపాటు అభిప్రాయాలను వెళ్లబుచ్చారు. క్వాంటం మెకానిక్స్ లో శూన్య స్థలంలోకి ముక్కలను ఉనికిలోకి తేవచ్చునని చెప్పబడుతున్నది. కనుక శూన్యంలో నుండి దేనినో ఓకే దానిని మనం తీసుకురావచ్చుననే మాట నిజమేనని మనం పూర్తిగా నమ్మవచ్చును కనుక, జగత్తు ఎలాంటి కారణం లేకుండానే శూన్యంలో నుండి వెలుపలికి పుట్టుకురాగలదు. ఐతే భౌతిక శాస్త్రం లోని శూన్య స్థలం నిజంగా శూన్యంగా లేదనే సంగతిని వీరు వివరించలేక పోయారు. మామూలు మనుషులు తలంచే శూన్యస్థలంలాగా ఇది లేదు. క్వాంటం శూన్యమనగా శక్తి నిండిన సముద్రం. ప్రకృతి సూత్రాలతో నియంత్రించబడే అల్లకల్లోలమైన చలనం. దీన్ని శూన్యమనడానికి కచ్చితంగా వీలు లేదు. కనుక జగత్తు ప్రారంభమైన మొదటి స్థాయిలో నుండి, జగత్తు ఉనికిలోకి వచ్చిన సెకనులోనుండి ఉద్భవించిందని చెప్పడానికి వీలు లేదు. ఈ క్వాంటం శూన్య స్థలమనే స్థితి అనంతమైన గతంలోకి వెళ్లడం

కుదరదనేదే ఇక్కడ ముఖ్యమైన అంశం. దీనికొక ప్రారంభమున్నది. కనుక, జగత్తు ప్రారంభం ఎలా వస్తున్నది. ఏది జగత్తును తీసుకుని వచ్చింది?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : దేవుడున్నాడనేందుకిది మంచి కారణమెలాగయ్యింది?

**డా. విల్లియం లేన్ క్రైగ్:** చూడండి, ఈ జగత్తు పరిమితులు లేని ఒక మెరుగైన కారణాన్ని చూపిస్తున్నది. ఇలాంటి కారణంతో ఎటువంటి అంశాలు ఉండాలని మనం లోతుగా ఆలోచించి చూస్తే, వేదాంత పరంగా ప్రాముఖ్యమైన అనేక లక్షణాలను మనం కనుగొనగలం. ఉదాహరణకు, ఇది ఎలాంటి కారణంలేని ఒక అంశంలా ఉండాలి. అది స్థూలమైనది కాకుండాను, అప్రధానమైనది గాను ఉండాలి. ఎందుకంటే, జగత్తులోని పదార్థాన్ని అది సృష్టించింది. అది కాలాతీతమైనదిగా ఉండాలి. కాలానికి మించి ఉండాలి. ఎందుకంటే అది కాలానిస్థలాన్ని కూడా సృష్టించింది. కనుక దానికి ఎలాంటి మార్పు ఉండకూడదు. జగత్తును ఉనికిలోకి తీసుకురాడానికి అది అత్యధికమైన బలాన్ని కలిగి యుండాలి. అంతేకాకుండా, ఇది వ్యక్తిగతంగా యుక్తంగా కూడా కనబడుతున్నదని చెప్పగలను . ఎందుకు అలా? చూడండి, శాశ్వతంగా, కాలాతీతంగా, నిత్యంగా ఉన్న ఒక కారణంలోంచి ఐహిక సంబంధమైన ఫలితాన్ని పొందడమెలాగని వివరించగల ఒకే ఒక మార్గం ఇదే. యాంత్రికంగా పనిచేసే పరిస్థితుల పరమైనదైతే, ఒక్కసారి ఫలితం కూడా లభించాలి. ఈ పరిస్థితులు శాశ్వతంగా, నిత్యకాలంనుండి అక్కడ ఉండి ఉండాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. నీరు ఘనీభవించడం గురించిన మరొక ఉదాహరణ చెప్పారు.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** ఔను . ఉదాహరణకు నీటిని తీసుకోండి. సున్నా డిగ్రీ క్రిందికి ఉష్ణోగ్రత దిగిపోతే నీరు వెంటనే గడ్డకట్టిపోతుంది. శాశ్వత గతంలోనుండి కూడా ఉష్ణోగ్రత సున్నా డిగ్రీల క్రిందనే ఉంటే, నీరు శాశ్వత

గతంలోనుండి నీరు ఘనీభవించడం ప్రారంభమవ్వడం అసాధ్యం. కనుక, శాశ్వతమైన నిత్యమైన కారణం నుండి. ఐహికమైన ఫలితపు ప్రారంభాన్ని ఎలా పొందగలరు? దీనికి నేను ఒకే ఒక జవాబును మాత్రం చెప్పగలను. కారణం వ్యక్తిగతమైనదైతే, స్వయం నిర్ణయం తీసుకునే శక్తి దానికి ఉన్నట్లయితే ఎలాంటి పూర్వ నిర్ణయం నిబంధనలు లేకుండా అది కొత్త ఫలితాన్ని సృష్టించగలుగుతుంది. ఉదాహరణకు, నిత్యకాలంనుండి కూర్చున్న వ్యక్తి తలిస్తే లేచి నిలువగలడు. కనుక, నిత్యా కారణం నుండి ఒక కొత్త ఫలితం ఉద్భవించగలదు. కనుక మనం జగత్తు యొక్క సర్వోత్కృష్ణమగు కారణం వద్దకు మాత్రమే కాక, దాని సృష్టికర్త వద్దకు కూడా తీసుకు రాబడుతున్నాం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇది చాలా చక్కని అంశం బిల్. దేవుడున్నాడని చెప్పేందుకు రెండవ కారణాన్ని పరిశీలిద్దాం. జగత్తులోని సంక్లిష్ట క్రమం జ్ఞానియైన రూపశిల్పికి చూపిస్తున్నదన్నాడు. వివరించండి.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** ఈ జగత్తు ప్రారంభంలో పరిస్థితులు ఎలాగున్నప్పటికి తగినంత సమయం, కొంచం అదృష్టం దొరికితే, మనలాంటి జ్ఞానమున్న ప్రాణులు గతంలో చాలా ఏళ్ళ క్రితం ఉండేవని తెలుస్తుండేవారు దానికి బదులుగా, గత యాభై సంవత్సరాలలో ఈ జగత్తులో జ్ఞానయుక్తమైన ప్రాణుల మనుగడకు, బిగ్ బాంగ్ విస్ఫోటనంలో మొదట ఉన్న సంక్లిష్టమైన మరియు సున్నితమైన సమతుల్యతయే కారణమని కనుగొన్న తరువాత శాస్త్రజ్ఞులు ఎంతో ఆశ్చర్యపోయారు. నిజానికి సృష్టి ప్రారంభంనుండి, జ్ఞానయుక్తమైన ప్రాణులు ఈ లోకంలో మనుగడ సాగించడానికి తగిన విధంగా ఈ కచ్చితమైన స్వర కల్పనలోని లాలిత్యాన్ని మనం ఊహించలేము. ఈ స్వరకల్పన లాలిత్యాన్ని మీకు వివరించడానికి, దాని బ్రహ్మాండత్వాన్ని తెలుపడానికి మీకు కొన్ని సంఖ్యాల్ని చూపుతున్నాను మొత్తం జగత్తు చరిత్రలో సెకన్ల యొక్క సంఖ్య బిగ్ బాంగ్ వరకు మనం వెనక్కు వెల్లి గమనిస్తే, అది $10^{18}$, మొత్తం జగత్తు చరిత్రలో అది $10^{18}$ సెకన్లు, అనగా పది ప్రక్కన 18 సున్నాలు

చాల పెద్ద సంఖ్య. మనకు తెలిసిన మొత్తం జగత్తులోని అణువుల ముక్కలు దాదాపు $10^{80}$ అని చెబుతున్నారు.

ఇప్పుడీ సంఖ్యలను మనసులో ఉంచుకుని దీన్ని ఆలోచించంచి చూడండి: ఈ జగత్తులో ప్రాణులు బ్రతకాలంటే భూమ్యాకర్షణ శక్తిని, Atom లోని బలహీనశక్తిని సున్నితంగా 10 కి వంద Power వచ్చేలా చాలా జాగ్రత్తగా అమర్చుకోవాలి. జగత్తు వేగపు విస్తరణను $10^{120}$ లో ఒక భాగానికి శృతిచేయబడి ఉన్నది. నియంత్రించే జగదుత్పత్తి, అభివృద్ధికి సంబంధించిన సైన్సు ఇక్కడొక ఆశ్చర్యకరమైన సంగతి. కేవలం యాదృచ్చికంగా మాత్రమే లభ్యమయ్యే పురాతన జగత్తుయొక్క అల్ప ఎంట్రోపి స్థితి, 10 కి దాని Power $1:10^{10(123)}$అని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని రోజెర్ పెన్రోజ్ లెక్కకట్టి మనకు ఈ వివరాలను చెప్పాడు. ఇది బ్రహ్మాండమైన స్థాయిలో ఉన్నందున దీన్ని వివరించేందుకు మాటలు చాలవు.

శృతి చేయడంలోని ఉదాహరణలు విభిన్నం అనేకం కనుక భవిష్యత్తులో సైన్సు వేరుగా అభివృద్ధి చెందినా, అవి మాయమై పోవడం మాత్రం అసాధ్యం. ఈ శృతి శాశ్వతంగా నిలుస్తుంది. దీని ఉనికికి తప్పక కొంత వివరణను ఇవ్వవలసి ఉన్నది. ఈ అంశాన్ని గిరించి వ్రాసిన పుస్తకాలలో ముఖ్యంగా మూడు యుక్తమైన వివరణలను ఆయా రచయితలు తెలిపారు. మొదటిది ప్రాకృతిక సంబంధించిన అవసరం. ఇది ప్రకృతి సిద్ధాంతాల వలన. వీటికన్నిటికీ కొన్ని విలువలుండాలి. రెండవది కేవలం యాదృచ్చికమైనది మాత్రమే. మూడవది, జ్ఞాన యుక్తమైన రూపకల్పనపైన ఆధారపడి ఉన్నది. ప్రాణాలు బ్రతికే విధంగా ఎవరో ఒకరు ఈ జగత్తుకు రూపకల్పన చేశారు.

దీనిలోని సంశ్య ఏమిటనగా, ప్రకృతి అవసరత, యాదృచ్చిక మనబడే ఈ రెండు వివరణలు యుక్తమైనవిగా కనపడటంలేదు. ఈ నిరంతర తరాలు, పరిమాణాలకు కొన్ని విలువలు తప్పక ఉండాలని, ప్రకృతిలోని

సిద్ధాంతాలు ఏవీ ఖండితంగా మనకు చెప్పడం లేదు. వీటిని కారణయుక్తంగా ఎదుర్కొనే అవకాశాలు కూడా చాలా తక్కువ గానే ఉన్నాయి. కనుక, జ్ఞాన యుక్తమైన రూపకల్పన ఒక్కటే దీనికి తగిన వివరణ పలువురు శాస్త్రవేత్తలు కూడా ఇదే సంగతిని చెప్పారు. ఉదాహరణకు ప్రముఖ ప్రకృతి శాస్త్రజ్ఞుడు పౌల్ డేవిస్, "ఈ జగత్తు ఎంతో జ్ఞానయుక్తంగా ఆశ్చర్యకరంగా రూపొందించబడిందని నా పరిశోధనలలో కనుగొన్న తరువాత ఇది కేవలం ఒక మృగ సత్యమని నేను అంగీకరించలేక పోతున్నానని ఆ ప్రముఖ ప్రకృతి శాస్త్రజ్ఞుడు తన పుస్తకంలో తెలిపాడు. నాసా అంతరిక్ష అధ్యయన శాల  మునుపటి అధికారి రోబర్ట్ జాస్ట్రో దేవుడు ఉన్నాడనేందుకు సైన్సు పరిశోధనలలోంచి మనకు లభించిన ముఖ్యమైన సాక్ష్యాధారం ఇదేనని కచ్చితంగా చెప్పాడు".

కనుక మొదటి వాదాన్ని మనం ఇలా వివరించగలము:

1. జగత్తు ఉనికిలోకి వచ్చిందంటే, ఈ ప్రారంభానికి తప్పక ఒక కారణం ఉండాలి.
2. జగత్తు ఉనికి ప్రారంభమయ్యింది.
3. కనుక జగత్తు ఉనికికి తప్పక ఒక కారణం మున్నది.

రెండవ వాదాన్ని మనం క్రింది విధంగా వివరించగలము.

1. జగత్తు శృతి నిర్ణయం ప్రకృతి అవసరం వలననో లేక యాదృచ్ఛికంగానో లేక రూపకల్పన వల్లనో జరిగింది.
2. ఇది ప్రకృతి అవసరం లేక యాదృచ్ఛికం వలన కాదు.
3. కనుక, ఇది రూపకల్పన వలన.

డా. జాన్ ఆంకర్ బర్గ్:   : సరే. దేవుడు ఉన్నాడని నమ్మడానికి మూడవ కారణం ఈ లోకంలో ఉన్న బాహ్యమైన నైతిక విలువలు అని మీరు చెప్పారు. వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: జాన్, దేవుడు లేకపోతే, నీతి, అవినీతికి- మంచి చెడులకు బాహ్యమైన ప్రమాణాన్ని కనుగొనడమనేది చాలా కష్టమౌతుంది. నాస్తికవాదంలో, నైతిక విలువలనేవి జీవపరిణామ ప్రక్రియకూ, సమాజ నియంత్రణకు కేవలం సహాయం మాత్రం చేస్తాయి. కెనడాలో జీవించిన నాస్తిక సైన్సు వేదాంతి మికాయేలు రూస్ నీతి అనేది జీవశాస్త్రానికి సంబంధించినదని వివరించాడు. నీతి ఒక భ్రమ, నైతిక విలువలు మనుగడకు, పునరుత్పత్తికి సహాయ పడతాయి. వీటికి లోతైన అర్థం లేదు. కనుక సహజమైన నైతిక వాదపు దృష్టిలో ఈ లోకంలో బాహ్యమైన నైతిక విలువలు, బాధ్యతలు అనేవి లేనేలేవు. ఐతే దీనిలోని సమస్య ఏమిటంటే, మన నీతి పరమైన అనుభవంలో, బాహ్యమైన నైతిక విలువలు, బాధ్యతలు, వాటిని మనం తప్పక ఆచరించాలని తొందర చేస్తూ మన పైకి దూకుతున్నాయి. చిన్న పిల్లల్ని 'రేప్' చేయడం అంగీకారయోగ్యమేనని చెప్పేవాడు, రెండును, రెండుతో కలిపితే ఐదు వస్తుందని చెప్పేవానిలా పొరపడుతున్నాడని, రూస్ కూడా మరోచోట ఒప్పుకున్నాడు. కనుక ఇక్కడ ప్రశ్న - ఈ బాహ్యమైన నైతిక విలువలకు బాధ్యతలకు పునాది ఏమిటని మనం ప్రశ్నించుకోవాలి. జవాబు దేవునిలో లభిస్తుంది. దేవుడు ఉంటే. మంచీ, చెడులకూ, నీతికీ అవినీతికి నాస్తిక వాదం సమకూర్చలేని సర్వోత్కృష్టమైన బాహ్యమైన పునాది లభించగలదు.

ఈ మూడవ వాదాన్ని మనం ఈవిధంగా వివరించగలం.

1. దేవుడు లేకపోతే బాహ్యమైన నైతిక విలువలు, బాధ్యతలుకూడా నిలువవు.
2. ఐతే, బాహ్యమైన నైతిక విలువలు, బాధ్యతలు లోకంలో ఉన్నాయి. కనుక తర్క శాస్త్ర పరంగాను, మన అవసరాన్ని బట్టి.
3. కనుక దేవుడు ఉన్నాడు.

దేవుడున్నాడనేందుకు ఇది బలమైన అంశమని నేను తెలుసుకో గలిగాను. ఎందుకంటే ఈ సిద్ధాంతంలోని సత్యాన్ని విద్యార్థులు గుర్తించగలుగుతున్నారు. వారికి విశ్వవిద్యాలయ తరగతులలో శక్తి, రోదసి కాలాల్ని గురించి బోధించారు, దేవుడు లేకపోయినట్లైతే వీటన్నిటికీ సంబంధముంటుందని వారికి బోధించబడింది. బాహ్యమైన నైతిక విలువలనేవి ఉండవు. ఐతే, అదే సమయంలో బాహ్యమైన నైతిక విలువలున్నాయనే సిద్ధాంతానికి ఆధారమైన రెండవ ఆలోచనను నమ్ముతున్నారు. వారుతప్పులెన్నే వారుగా కనిపించాలనుకోవడం లేదు. సహనం, మర్మం లేకుండా మాట్లాడటం, ప్రేమల విలువల్ని వారు గౌరవిస్తున్నారు. తమతో అంగీకరించని వారిని ఖండించాలంటే వారెంతో భయపడిపోతున్నారు. అది బాహ్యమైన విలువ అని తలపోస్తున్నారు. కనుక, నిజానికి వారు ఈ రెండు సిద్ధాంతాలకు ఆధారమైన మాటపై నమ్మకముంచారు. ఐతే, వారు ఎన్నడు నిజాన్ని గురించి ఆలోచించి హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోలేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది బిల్, దేవుడున్నాడనేందుకు నాల్గవ మంచి కారణంగా, యేసు క్రీస్తు జీవితం, మరణం, పునరుత్థానాల చరిత్ర సత్యాలను మనం తెలుసుకోవాలని మీరన్నారు. వివరించండి.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** చూడండి జాస్, నజరేయుడైన యేసును ఏ కోణంలోంచి చూసినా అద్భుతమైన వ్యక్తిలాగున్నాడు. చరిత్ర పురుషుడు యేసు క్రీస్తు. ఎవ్వరికీ మునుపెన్నడూ లేని దైవాధికారంతో ప్రజల

ముందుకు వచ్చి, దేవునికి బదులుగా ఆ స్థానంలో తానే నిలబడి, ధైర్యముగా ప్రజలకు బోధించాడని క్రొత్త నిబంధన చరిత్ర కారులందరు ఏక్ గ్రీవంగా అంగీకరిస్తున్నారు. తన మూలంగానే మానవాళి చరిత్రలోకి దేవుని రాజ్యం ప్రవేశిస్తున్నదని యేసు క్రీస్తు చెప్పాడు. ఈ సత్యాన్ని ప్రజల ముందు నిరూపించడానికి యేసు ఈ లోకంలో సంచరిస్తూ అనేక అద్భుతాలను సూచక క్రియలను చేశాడు. ఐతే తాను దేవుడనని చెప్పుకున్న మాటకు ముఖ్యమైన ధ్రువీకరణగా ఆయన పునరుత్థానాన్ని మనం తీసుకోవచ్చు. యేసు నిజంగా మృతులలోంచి లేచినట్లైతే, ఆయన తాను ఎవరినని చెప్పుకున్నాడో ఆయనే అయ్యుండాలి. దేవుడు ఆ మాటను బాహాటంగా చేసి చూపించాడు. ఐతే, యేసు క్రీస్తు పునరుత్థానాన్ని ప్రజలు విశ్వసంతో నమ్ముతున్నారని పలువు ప్రజలు తలుస్తున్న సంగతి నాకు తెలుసు. ఐతే, మునిచ్ విశ్వవిద్యాలయంలో డాక్టరేటు చేస్తున్న నేను్న దీన్ని అధ్యయనం చేసిన సమయంలో, నేటి క్రొత్త నిబంధన పండితులలో పలువురు అంగీకరించిన బలమైన సత్యాలు నిజానికి నాలుగు ఉన్నాయనే సంగతిని గ్రహించి నప్పుడు నేను ఎంతగానో ఆశ్చర్యానికి లోనయ్యాను; యేసు క్రీస్తు పునరుత్థానం ఈ నాలుగు అంశాలను చక్కగా వివరిస్తున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవేమిటో చెప్పండి?

**డా. విల్లియం లేన్ క్రైగ్:** మొదటిది, యేసు క్రీస్తును సిలువ వేసిన తర్వాత, యూదుల సమాజ మందిరపు సభ్యుడు అరిమత్తయి యోసేపు అను సజ్జనుడు యేసు దేహమును అడిగి సమాధిలో ఉంచాడు. రెండవదిగా, సిలువ సిలువ వేయబడిన మూడవ దినం కొందరు స్త్రీలు సమాధివద్దకు వెళ్లగా యేసు క్రీస్తు దేహము సమాధిలోపల వారికి కనబడలేదు. మూడవదిగా, ఆ తర్వాతి రోజులలో, చాలా మంది ప్రజలు మృతులలోంచి లేచిన యేసు క్రీస్తును అనేక సందర్భాలలో, అనేక స్థలాలలో, ఆయన సజీవునిగా వారితో మాట్లాడుతుండటాన్ని చూశారు. ఇక నాల్గవది, ఆ కాలపు సాక్ష్యాధారాలు ఏవిధంగా ఉన్నప్పటికీ , యేసు

క్రీస్తును దేవుడు మృతులలోంచి లేపాడని ఆయన పన్నెండుగురు శిష్యులు మనః స్ఫూర్తిగా నమ్మడం ప్రారంభించారు. ఈ వాస్తవాలను నేటి క్రొత్త నిబంధన చరిత్రకారులలో అనేకులు పూర్తిగా నిజమేనని అంగీకరిస్తున్నారు. వీటిని సరిగా ఎలా విమరించడమనేదే ఇక్కడ సమస్య. ఈ నాలుగు వాస్తవాలను ఆ కాలపు ప్రత్యేక్ష సాక్ష్యులు చెప్పిన సంగతి అనగా దేవుడు, యేసును మృతులలోంచి లేపాడనేదే ఉత్తమ వివరణయని నేను నమ్ముతున్నాను.

ఇమోరీ విశ్వవిద్యాలయంలోని ప్రముఖ క్రొత్త నిబంధన పండితుడు లూక్ జాన్సన్, ఆదిమ క్రైస్తవ ఉద్యమం ఆవిధంగా ఉప్పొంగడానికి, ప్రజల మనసుల్ని ప్రభావితం చేసి పూర్తిగా మార్చివేయగల అద్భుత అనుభవం తప్పక అవసరమవుతుందని రాశాడు. సుప్రసిద్ధ బ్రిటీష్ పండితుడు N. T. రైట్, " యేసు క్రీస్తు శూన్య సమాధిని తన వెనుక వదిలి సజీవునిగా లేస్తేనే గాని చరిత్ర కరునిగా క్రైస్తవ విశ్వాసం వృద్ధి చెందడాన్ని నేను సరిగా వివరించలేని పరిస్థితి ఏర్పడుతుందని" తన పుస్తకంలో వ్రాసాడు.

కనుక, మేము ఈ వాదాన్ని ఇలా సంగ్రహంగా చెబుతున్నాము.

1. నజరేయుడైన యేసు క్రీస్తును గురించి ధ్రువీకరించబడిన నాలుగు సత్యాలు- గౌరవముగా సమాధిచేయబడుట, ఆయన కాలీ సమాధి, లేచిన తర్వాత ప్రజలకు కనపడటం, యేసు క్రీస్తు పునరుత్థానాన్ని శిష్యులు నమ్మడం ప్రారంభించడం.
2. దేవుడు యేసును మృతలోంచి లేపాడనే ఊహను మనం ఉత్తమమైన వివరణగా తీసుకోవచ్చు.
3. దేవుడు యేసును మృతులలోంచి లేపాడనే వివరణతో మనం దేవుడు ఉన్నాడని నమ్మగలము.
4. కనుక, దేవుడు ఉన్నాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే బిల్. దేవుడు ఉన్నాడని ప్రజలు నమ్మడానికి ఐదవ కారణం దేవుని యొక్క ఆవ్యక్తిగత అనుభవమని మీరు మునుపు చెప్పారు. దానిని వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఐదవ కారణం నిజంగా దేవుని ఉనికికి సంబంధించిన వాదం కాదు. వాదాలను ప్రక్కన పెట్టి. ఆయనను వ్యక్తిగతంగా అనుభవించి, దేవుడున్నాడని గ్రహించవచ్చునని ఈ వివరణ ప్రజలందరికీ తెలియజేస్తున్నది. బైబిలు కాలపు ప్రజలు దేవుణ్ణి ఇలాగే తెలుసుకున్నారు. ప్రొఫెసరు జాన్ హిక్ చెప్పినట్లుగా, "వారికి దేవుడు మనసులోని ఒక ఆలోచన కాదు. ఆయన్ను అనుభవించి తెలుసుకోవడం వలన వారి జీవితాలకు ప్రాధాన్యత వచ్చింది. ఐతే ఈ అంశమే నిజమైతే, దేవుడున్నాడా, లేదా అనే వాదనలు మనలను దేవుని నుండి దూరంగా తీసుకుని వెళ్లే ప్రమాదం కనిపిస్తున్నది. మనం వాదనలపైన దృష్టిని కేంద్రీకరించి మన హృదయపు లోతుల్లో మాట్లాడుతున్న దేవుని మాటను వినకుండా మానుకో కూడదు. ఆలకించే ప్రజల వ్యక్తిగత జీవితాలలోనికి దేవుడు ప్రవేశిస్తాడు. దేవుని యొద్దకు రండి. అప్పుడాయన మీ యొద్దకు వచ్చునని బైబిలు చెబుతున్నది". కనుక, మనం కేవలం వాదాలపైన దృష్టి నిలపక మన ప్రభువును వెతకాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఈ సంగతిని గురించి మునుపెన్నడూ ఆలోచించకుండా దీన్ని గురించి ఆలోచిస్తున్న వారికి మీరు ఇవ్వదలిచిన సలహా ఏమిటి?

డా. విల్లియం లేన్ క్రైగ్: క్రైస్తవేత్తరునిగా ఈ సందేశాన్ని నేను మొదట వినప్పుడు చేసిన పనిని వారూ చెయ్యాలని ప్రోత్సహిస్తున్నాను. మొదట ప్రార్థన చెయ్యండి. రాత్రి వేళా ఒంటరిగా మంచం ప్రక్కన మోకరించి, దేవుని ఎదుట ప్రార్థన చేస్తూ మీరు ఈ విధంగా చెప్పాలి. "దేవా! నీవున్నట్లైతే, నాకు కనపడండి. నీవున్న

సంగతి నాకు తెలియాలి" అనండి. ప్రతి దినం ఈ విధంగా విడువకుండా ప్రార్ధన కొనసాగించండి. రెండవదిగా, వారు క్రొత్త నిబంధన ప్రతిని కొనుక్కుని నాలుగు సువార్తలలోని యేసు క్రీస్తు జీవితాన్ని లోతుగా చదవాలి. యేసును గూర్చిన సువార్త కథలను చదివి ప్రశ్నించుకోవాలి. "ఈయన ఎవరు? తాను ఎవరినని చెప్పాడో ఆయన నిజంగా ఈయనేనా? నేను దేవునితో వ్యక్తిగత సంబంధంలోకి వచ్చేలా నా పాపముల కొరకు మరణించేందుకు ఈ లోకానికి వచ్చిన దైవ సుతుడు ఇతడేనా?" ప్రజలు ఈ మార్గాన నడిచినట్లైతే, ఈ మార్గం వారిని దేవుని వద్దకు తీసుకు వెళుతుందని నాలానే వారూ దేవుని కనుగొంటారని నాకు తెలుసు.

దేవుడు ఉన్నాడని, యేసు క్రీస్తులో తనను తాను ప్రత్యేక్ష పరుచుకుని, తాను ఎవరనేది తెలిపెందుకు యేసును మృతులలోనుండి పైకి లేపాడని నమ్మేవారికి చెబుతున్నాను. యేసు క్రీస్తును తమ రక్షకునిగా, ప్రభువుగా అంగీకరించినందుకు తీర్మానం చేసుకోమని వారిని ప్రోత్సహిస్తున్నాను మీరు ప్రార్ధనలో దేవుని ఎదుట ఈ విధంగా చెప్పాలి. " దేవా! నీవు ఉన్నావని, యేసు క్రీస్తును మృతులలోనుండి పైకి లేపావని నేను ఎలాంటి సందేహం లేకుండా నమ్ముతున్నాను. ఇప్పుడు నేను నిన్ను నా జీవితంలోకి రమ్మని ఆహ్వానించాలని ఆశిస్తున్నాను. నాపాపాలు క్షమించి న జీవితాన్ని మార్చి, మీకు అంగీకారమైన వ్యక్తిగా నన్ను మార్చండి. క్రీస్తుకు శిష్యునిగా ఆయన్ను అనుసరించాలని ఆశిస్తున్నాను. నా జీవితాన్ని మార్చండి. అలానన్ను మారుస్తావని నమ్ముతున్నాను. ఆమెన్!" ఈ విధంగా వారు ప్రార్థించినట్లైతే, దేవుడు ఆ ప్రార్ధన ఆలకించి వారి జీవితాలలోకి వచ్చి, వారి అంతరంగపు ఆలోచనలను పూర్తిగా మార్చివేసి, దేవుడు ఆశిస్తున్నా విధంగా వారు మారిపోయేలా సహాయపడగలడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ప్రజలారా, ఇప్పుడు మీ హృదయాంతరంగంలో మీరు కోరుతున్నది ఇలాంటి మార్పునే కదా? మీరు మారతారని నేను ఆశిస్తున్నాను. దీనికి ఏవేవో అడ్డంకులు రాకూడదు. దేవుడు మీతో మాట్లాడినట్లైతే, దేవుడు మీకు దగ్గరగా ఉన్నట్లనిపిస్తే ఈ విధంగా ప్రార్ధన చేసి దైవాశీర్వాదాలను అందుకోండి. మంచిది. వచ్చేవారం కూడా మనం దేవుని ఉనికిని గురించి సాక్ష్యాలను పరిశీలించబోతున్నాం. ఈ జగత్తు ఉనికియే, దేవుడున్నాడనే విషయానికి బలమైన సాక్ష్యాధారమనే అంశాన్ని గురించి బిల్ మాట్లాడుతారు. దేనిని మీరు తప్పక చూడాలి. ఆ కార్యక్రమాన్ని తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**